

## మోగనున్న సింగరేణి కార్మికుల

# సమ్మె సైరన్

- పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం ఏఐటీయుసి హెచ్చరిక
- గుర్తింపు సంఘం పిలుపు -- కార్మికుల ఐక్య సమరానికి సిద్ధం
- యాజమాన్యం నిర్లక్ష్యం -- కార్మికుల ఆగ్రహం

3 లో




ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

ఉమ్మడి కరీంనగర్ జిల్లా

సోమవారం, 04 మే 2026 పేజీలు 10:


## “మరణంలోనూ వీడని ప్రేమ సంబంధం”



**-రెండు రోజుల క్రితం ప్రియుడు మృతి**
**-నేడు ప్రియురాలు ఆత్మహత్య**

విజన్ ఆంధ్ర, మల్లాపూర్ 03:
ఇద్దరు ఒకరినొకరు ఇష్టపడ్డారు, ఇద్దరు ఒకే సామాజిక వర్గానికి చెందినవారు కావడంతో పెద్దలు వారి ప్రేమను అర్థం చేసుకొని వివాహం చేసేందుకు అంగీకరించారు. ఇంతలో

2 లో



2 లో

## సింగరేణి ఆర్‌జి-1లో ఉత్పత్తి డేంజర్ బెల్స్



# జ్యూలరీ షాప్ లో కాల్పులు పట్టపగలే భారీ దోపిడీ

- బంగారం కొంటామని వచ్చి కాల్పులు
- హుటాహుటిన జ్యువెల్లరీ షాపుకు వెళ్లిన కేంద్ర మంత్రి
- చోరీ ఘటనపై ఆరా...

కరీంనగర్ బ్యూరో, విజన్ఆంధ్ర

బంగారం కొనుగోలు చేస్తామని పీఎంజే జ్యువెలరీ షాపులోకి చొరబడి కాల్పులు జరిపారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. “అనుకోని సంఘటన ఇది. ఈ ఘటన జరిగే సమయానికి కొద్ది నిమిషాల ముందు ఈ ఏరియాలోనే పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న. పోలీసులు కూడా ఉన్నారు. ఘటన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులు కరీంనగర్ ను జల్లెడ పడుతున్నారు. దుండుగలను కచ్చితంగా పట్టుకుంటారనే నమ్మకం ఉంది”అని తెలిపారు. కరీంనగర్ లోని జ్యోతినగర్ పీఎంజే జ్యువెలరీ షాపు సిబ్బందిపై దుండగుల కాల్పుల ఘటన సమాచారం తెలిసిన వెంటనే కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, స్థానిక కార్పొరేటర్ బోయినిపల్లి ప్రవీణ్ కుమార్ తదితరులతో కలిసి ఘటన స్థలానికి వెళ్లారు. జ్యువెలరీ షాపులోని సీసీ పుటేజీని పరిశీలించారు. కాల్పుల ఘటనపై షాపు సిబ్బంది వద్ద ఆరా తీశారు. అసలేం జరిగింది అనే అంశంపై అడిగి తెలుసుకున్నారు. ఆ తరువాత పోలీస్ కమిషనర్ తోపాటు స్థానిక పోలీసులతో మాట్లాడారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కేంద్ర మంత్రి ఏమన్నారంటే....ఇది అనుకోని సంఘటన. అత్యంత దురదృష్టకరం. సీసీ పుటేజీ, సిబ్బంది చెప్పిన వివరాలను బట్టి మొత్తం ఐదుగురు దుండుగులు చోరీ చేయడానికి జ్యువెలరీ షాపులోకి వచ్చి కాల్పులు జరిపినట్లు తెలుస్తోంది. తొలుత ఒక వ్యక్తి వచ్చి 20 గ్రాముల చైన్ కావాలి చూపాలన్నారు. కాసేపటికే మరో ఇద్దరు వచ్చి గోల్డ్ అభరణాలు కొంటాం... చూపాలన్నారు. బంగారు ఆభరణాలు చూపిస్తున్న

6 2

# 60 గ్రాముల గంజాయి పట్టివేత



మేడిపల్లి / భీమారం, మే 3 ( విజన్ ఆంధ్ర ) :
భీమారం మండలం దేశాయిపేట గ్రామ శివారులో ఆదివారం రోజు సాయంత్రం. పొన్నం కార్తీక్, కట్కం రణధీర్, కొప్పుల తరుణ్ లా.. వద్ద నుండి సుమారు 60 గ్రాముల గంజాయి, ఒక మోటార్ సైకిల్, మూడు సెల్ ఫోన్స్ స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు మేడిపల్లి ఎస్సై శ్రీధర్ రెడ్డి తెలిపారు. అనంతరం శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ.. నిందితులు గత కొంతకాలంగా గంజాయి తాగడం, అమ్మడం చేస్తున్నారని సమాచారంతో వారిని పట్టుకోవడం జరిగిందని తెలిపారు. మేడిపల్లి, భీమారం మండలాల్లో గంజాయి తాగిన, అమ్మిన, కొన్న, గంజాయి కలిగి ఉన్న వ్యక్తుల గురించి సమాచారం ఉన్నట్లయితే, పోలీసులకు సమాచారం ఇవ్వాలని మాట్లాడారు.



## గ్రీన్ ఇండియా ఛాలెంజ్ పెళ్లి రోజున మొక్కను నాటిన మాజీ ఎంపిటిసి దంపతులు

మేడిపల్లి / భీమారం, (విజన్ ఆంధ్ర)
కట్లకుంట గ్రామంలోని మాజీ ఎంపిటిసి దంపతులు పన్నాల లావణ్య – రాజేశ్వర్ రెడ్డి లు, గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరితసేనలో భాగంగా, తమ పెళ్లి రోజును మొక్కను నాటి జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా దంపతులు మాట్లాడుతూ.. మా పెళ్లిరోజు సందర్భంగా మొక్క నాటడం సంతోషంగా ఉందని తెలియజేస్తూ.. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఎన్ని మొక్కలు నాటితే అంత ఉష్ణోగ్రత తగ్గించి, పర్యావరణాన్ని కాపాడవచ్చు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని తెలిపారు. ఇంతమంచి కార్యక్రమాన్ని మొదలు పెట్టిన సంతోష్ కుమార్ కు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హరితసేన జగిత్యాల జిల్లా అధ్యక్షుడు గోపి, బిఆర్ఎస్ నాయకులు మూగల నరేందర్, బిరుదురాజు అశోక్ రాజు, నర్సయ్య, పన్నాలా లింగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి భూమిపూజ

**జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్**

జగిత్యాల ఆర్ సి (విజన్ ఆంధ్ర )



జగిత్యాల రూరల్ మండలం కన్నాపూర్ గ్రామంలో 20 లక్షలతో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి భూమిపూజ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ గ్రామానికి చెందిన సఫాయి కార్మికుడు లక్ష్మణ్ కు మేడే వేడుకలలో ఉత్తమ కార్మికునిగా ప్రశంసా పత్రం రాగా సత్కరించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు గాజంగి నందయ్య, ఎఎంసి ఛైర్మెన్ గడ్డం నారాయణరెడ్డి మాజీ ఎఎంసి ఛైర్మెన్ లు కొలుగురి దామోదర్ రావు నక్కల రవీందర్ రెడ్డి సర్పంచ్ పొట్టవతిని సతీష్ ,ఉప సర్పంచ్ ప్రశాంత్ సీనియర్ నాయకులు బాల ముకుందం మండల సర్పంచుల ఫోరమ్ కట్ట రాజేందర్, డీఈ మిలింద్ ఎమ్మార్వో హకీమ్ ఎంపిఓ రవి బాబు ఎఈ రాజమల్లయ్య ఆర్ఐ భూమయ్య మాజీ సర్పంచ్ బొడ్డుదామోదర్ ,శేఖర్ రావు, నాగిరెడ్డి గంగారెడ్డి,మాజీ ఎంపిటిసి భూమారెడ్డి,ఉప సర్పంచ్ ముద్దం మల్లేశంనాయకులు మీస వేణు శివ నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ఆర్‌జి-1లో ఉత్పత్తి డేంజర్ బెల్స్




**- క్రమ క్రమంగా పడిపోతున్న బొగ్గు ఉత్పత్తి**
**- ఆందోళనలో కార్మికులు, సంఘాలు**
**- అధికారుల నిర్లక్ష్యమే కారణమా అన్న సందేహాలు**
**- భవిష్యత్తుపై మేఘాలు కమ్ముకుంటున్నాయని విశ్లేషణ**
**- ఇలా అయితే ఆర్‌జి-1 ప్రాంత మనుగడ ప్రశ్నార్థకమేనా?**

రామగుండం ప్రతినిధి: మే 3 (విజన్ ఆంధ్ర)

సింగరేణి ఆర్‌జి–1లో ఉత్పత్తికి డేంజర్ బెల్స్తగ్గుతున్న బొగ్గు ఉత్పత్తి -- ఆందోళనలో కార్మికులు, విశ్లేషకులు. ఇవన్నీ ఇప్పుడు రికార్డులను పరిశీలిస్తే నిజమే అనే మాట స్పష్టంగా అర్థం అవుతున్నది. సింగరేణి ఆర్‌జి–1 ప్రాంతంలో బొగ్గు ఉత్పత్తి క్రమంగా పడిపోతుండటం ఆందోళన కలిగిస్తోంది. ఒకప్పుడు లక్ష్యాలను అధిగమిస్తూ ముందంజలో ఉన్న ఈ ప్రాంతం, ప్రస్తుతం ఉత్పత్తి మరియు ఉత్పాదకతలో వెనుకబడుతోంది. దానికి నిలువెత్తు సాక్ష్యం ఆర్జీ వన్ ఏరియా విడుదల చేస్తున్న ప్రెస్ నోట్లు. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో ఈ ప్రాంత మనుగడకే ముప్పు వాటిల్లే అవకాశముందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.

**క్రమంగా తగ్గుతున్న ఉత్పత్తి**

గత కొంతకాలంగా బొగ్గు తవ్వకాలలో గణనీయమైన తగ్గుదల కనిపిస్తోంది. యంత్రాల పనితీరు మందగించడం, సాంకేతిక లోపాలు, సరైన ప్రణాళికల కొరత వంటి అంశాలు ఉత్పత్తిపై ప్రభావం చూపుతున్నాయని కార్మికులు చెబుతున్నారు.

**అధికారుల నిర్లక్ష్యం కారణమా?**

స్థానికంగా ఉన్న సమస్యలను పట్టించుకోకపోవడం, సమయానికి నిర్ణయాలు తీసుకోకపోవడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని కార్మిక సంఘాలు ఆరోపిస్తున్నాయి. పనితీరు మెరుగుపరిచేందుకు అవసరమైన చర్యలు ఆలస్యంగా తీసుకోవడం, సమస్యలను తక్షణం పరిష్కరించకపోవడం వల్ల ఉత్పత్తి క్షీణించిందని విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

**మాటలు చేతల్లో ఎందుకు కనిపించవు?**

పలు సమావేశాల్లో అధికారుల హామీలు ఉన్నప్పటికీ, వాటి అమలు మాత్రం కనిపించడంలేదని కార్మికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. భద్రతా ప్రమాణాలు, సౌకర్యాల మెరుగుదల, యంత్రాల అప్‌గ్రేడ్ వంటి అంశాల్లో పురోగతి కనిపించకపోవడం పరిస్థితిని మరింత దిగజార్చిందని అంటున్నారు.

**మనుగడపై మేఘాలు**

ఈ పరిస్థితి కొనసాగితే ఆర్‌జి–1 ప్రాంత భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. తక్షణ చర్యలు తీసుకుని ఉత్పత్తి పెంపు, సాంకేతిక సదుపాయాల మెరుగుదల, కార్మికుల సమస్యల పరిష్కారం వంటి అంశాలపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని సూచిస్తున్నారు.సింగరేణి ఆర్‌జి–1లో ఉత్పత్తి తగ్గుదల ఒక హెచ్చరికగా భావించి, అధికారులు వెంటనే స్పందించి చర్యలు చేపట్టకపోతే ఈ ప్రాంత అభివృద్ధి కష్టమవుతుందని స్పష్టమవుతోంది. కార్మికుల ఆశలు నెరవేర్చేలా, ప్రాంత భవిష్యత్తును కాపాడేలా సమగ్ర ప్రణాళిక అవసరమని అందరూ అభిప్రాయపడుతున్నారు



# మరణంలోనూ వీడని ప్రేమ సంబంధం

**-రెండు రోజుల క్రితం ప్రియుడు మృతి**
**-నేడు ప్రియురాలు ఉరేసుకుని ఆత్మహత్య**

మొదటిపేజీ తరువాయి

విజన్ ఆంధ్ర, మల్లాపూర్ 03:

ఇద్దరు ఒకరినొకరు ఇష్టపడ్డారు, ఇద్దరు ఒకే సామాజిక వర్గానికి చెందినవారు కావడంతో పెద్దలు వారి ప్రేమను అర్థం చేసుకొని వివాహం చేసేందుకు అంగీకరించారు. ఇంతలో ఈనెల ఒకటో తారీఖున ప్రియుడు ఆత్మహత్య చేసుకోగా, నేడు ప్రియురాలు ఆత్మహత్య ఘటన జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం సిరిపూర్ గ్రామంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పాతధామరాజు పెల్లి గ్రామానికి చెందిన మక్కల సాయికుమార్, సిరిపూర్ గ్రామానికి చెందిన ఓల్లెపు శృతి(19)కి ఏడు నెలల క్రితం ఇరు కుటుంబాలకు చెందిన పెద్దలు వివాహం చేసేందుకు వివాహ నిశ్చయం చేసుకున్నారు. బతుకు దేవుని నిమిత్తం సాయికుమార్ బెహరాన్ లో వెళ్ళాడు. అక్కడ పనిచేస్తున్న క్రమంలో ఈ నెల ఒకటో తారీఖున శుక్రవారం తన గదిలో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంటున్నట్లు వీడియో కాల్ ద్వారా శృతి తో మాట్లాడుతూ ఆత్మహత్య పాల్పడ్డాడు. సాయికుమార్ మృతి చెందిన విషయం శృతికి తెలియడంతో తీవ్ర దిగ్భ్రాంతికి గురై, ఆదివారం ఉదయం పూట ఎవరు లేని సమయంలో ఇంటి బయట ఉన్న వేరే రూమ్ లో ఉరి వేసకొని ఆత్మహత్యకు పాల్పడింది. ఈ విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు శృతిని కాపాడే ప్రయత్నం చేస్తూ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే శృతి మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. రెండు రోజుల క్రితం సాయికుమార్ మృతితో కుటుంబలో విషాదఛాయలు అలుముకోగా, మరోవైపు శృతి మృతి చెందడంతో బాధిత కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరవుతున్నారు. కాగా మృతురాలి తండ్రి, సోదరుడు దుబాయ్ నుండి స్వదేశానికి తిరిగి ప్రయాణమయ్యారు. మృతురాలు తల్లి లక్ష్మీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు ఏ ఎస్ ఐ లక్ష్మణ్ తెలిపారు.

# ఇల్లు లేని వారందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తాం



**-రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడుజువ్వడి కృష్ణారావు**

విజన్ ఆంధ్ర, మల్లాపూర్ 03:

నియోజకవర్గంలో ఏ ఒక్క కుటుంబం కూడా ఇల్లు లేకుండా ఉండకూడదని నివసించడానికి సొంత ఇల్లు లేని వారందరికీ కూడా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుజువ్వడి కృష్ణారావు అన్నారు. మండలం చి ట్టాపూర్ లో ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ గృహప్రవేశం చేసిన కుటుంబాలను నూతన వస్త్రాలను అందజ్జశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ఒక్క కుటుంబం కూడా ఇల్లు లేకుండా ఉండకూడదని సొంత ఇల్లు లేని ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరుచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజాం, ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి రాజోజి సదానంద చారి, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్తపల్లి రాజారెడ్డి, రాజేందర్ బ క్కూరి చింతామణి, ఆరేళ్ల రాజన్న గౌడ్, ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బూస రాజేశ్వర్, బె జ్జరాపు శ్రీనివాస్, గడ్డం లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు

ESTD : 1999
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక

సోమవారం, 04.05. 2026





## ఓడేడు గ్రామంలో
## ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతం

ముత్తారం,మే 03(విజన్ ఆంధ్ర)

ముత్తారం మండలం ఓడేడు గ్రామంలో బీజేవైఎం రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి హరీష్ రావు,గ్రామ ఉపసర్పంచ్ దాసరి ప్రశాంత్ ఆధ్వర్యంలో మంథని రేనే హాస్పిటల్ సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు.ఈ శిబిరానికి గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై వైద్య సేవలను వినియోగించుకున్నారు.ఈ సందర్భంగా షుగర్, బీపీ, ఈసీజీ వంటి కీలక పరీక్షలను ఉచితంగా నిర్వహించడంతో పాటు అనుభవజ్ఞులైన వైద్యులు రోగులను పరీక్షించి తగిన చికిత్స సూచనలు అందించారు.వైద్య శిబిరం ద్వారా గ్రామ ప్రజలకు అవసరమైన ఆరోగ్య సేవలు అందించడం అభినందనీయమని స్థానికులు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పోతిపెద్ది కవిత కిషన్ రెడ్డి,వార్డ్ మెంబర్లు మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

### మోగనున్న సింగరేణి కార్మికుల
# సమ్మె సైరన్

మొదటిపేజీ తరువాయి



**- పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం ఏఐటియుసి హెచ్చరిక**
**- గుర్తింపు సంఘం పిలుపు -- కార్మికుల ఐక్య సమరానికి సిద్ధం**
**- యాజమాన్యం నిర్లక్ష్యం -- కార్మికుల ఆగ్రహం**

రామగుండం ప్రతినిధి: మే 3 (విజన్ ఆంధ్ర)

సింగరేణి కార్మికుల పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం గుర్తింపు సంఘం ఏఐటియుసి సమ్మెకు సిద్ధమవుతోంది. అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ ఆదివారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ, గత ఎనిమిది నెలలుగా యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్నాయని ఆరోపించారు. గుర్తింపు సంఘం ఎన్నికల తర్వాత డైరెక్టర్లు, సి అండ్ ఎండి, జి.ఎం. పర్సనల్ మార్పులు జరగడం వల్ల సమస్యలు పరిష్కారం కాలేదని వారు పేర్కొన్నారు. స్ట్రక్చర్ సమావేశాల్లో ఒప్పుకున్న అంశాలను అమలు చేయకపోవడం, మెడికల్ బోర్డు నిర్వహించకపోవడం వల్ల అనారోగ్యంతో బాధపడుతున్న కార్మికులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు తెలిపారు. మారుపేర్లు, విజిలెన్స్ కేసుల డిపెండెంట్లకు ఉద్యోగాలు ఇవ్వకుండా యాజమాన్యం జాప్యం చేస్తోందని, వెంటనే ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు. మైనింగ్, క్లరికల్, ట్రేడ్స్‌మెన్ సమస్యలు, సొంత ఇంటి పథకం, పెర్క్స్‌పై ఇన్‌కమ్ టాక్స్ యాజమాన్యం భరించాలి, కొత్త గనులు ప్రారంభించాలి, రాష్ట్ర ప్రభుత్వం సింగరేణికి ఇవ్వాల్సిన 51 వేల కోట్ల బకాయిలు చెల్లించాలి, డిస్మిస్ కార్మికులకు ఒకసారి అవకాశం ఇవ్వాలని వారు కోరారు. మే మొదటి వారంలో సమస్యలు పరిష్కరించకపోతే రెండో వారంలో సమ్మె నోటీసు ఇస్తామని, ఇతర సంఘాలతో చర్చించి సమ్మె తేది ప్రకటిస్తామని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, బ్రాంచి కోశాధికారి ఎస్. వెంకట్ రెడ్డి పాల్గొన్నారు

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ముత్తారం,మే 03(విజన్ ఆంధ్ర)

ముత్తారం మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 2005-06 వ సంవత్సరంలో పదవ తరగతి వరకు చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎక్కడెక్కడో స్థిరపడిన వారందరూ సుమారు 80 మందికి పైగా స్నేహితులంతా పాఠశాలకు చేరుకొని వారి గత జ్ఞాపకాలను గుర్తు చేసుకొని ఆనందంగా గడిపారు.20 సంవత్సరాల తర్వాత కలుసుకున్న వారంతా ఒకరినొకరు పలకరించుకొని వారి జీవన స్థితిగతులను,పాత జ్ఞాపకాలను పంచుకొని రోజంతా గురువులతో ఆనందంగా గడిపారు. అనంతరం గురువులకు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సమ్మేళనంలో గురువులు లక్ష్మీనారాయణ, సంజీవరెడ్డి, సతీష్, ఉమా, పూర్వపు విద్యార్థులు శ్రీధర్, రమేష్, శ్రీనివాస్, సతీష్, రాజు, తదితరులు, పాల్గొన్నారు



ESTD : 1999
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
సోమవారం, 04.05. 2026



## ఇందుర్తి ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి శివకుమార్ ప్రణీత దంపతులు

విజన్ ఆంధ్ర : చిగురుమామిడి:

చిగురుమామిడి మండలంలోని ఇందుర్తి శ్రీరేణుక ఎల్లమ్మ తల్లి ఆలయంలో కరీంనగర్ జిల్లా కోర్టు ప్రధానన్యాయమూర్తి శివకుమార్ ప్రణీత దంపతులు ఆదివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఇందుర్తిలో జరుగుతున్న రేణుక ఎల్లమ్మ తల్లి జాతరలో భాగంగా గ్రామానికి వచ్చిన వారికి గౌడ సంఘం సభ్యులు, గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు.అనంతరం దంపతులను సర్పంచ్ చింతపూల నరేందర్,ఉపసర్పంచ్ చింతపూల అనిల్,లక్ష్మీ సీనియర్ జర్నలిస్టు గాదె రఘునాథ్ రెడ్డి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం అధ్యక్షుడు కాంతల శ్రీనివాస్ రెడ్డి, కంది శ్రీనివాస్ రెడ్డి, గౌడ్ సంఘము నాయకులు గట్టు రమేష్,బుర్ర స్వామి, ఆకుల శ్రీను,గట్టు మొగిలి,బుర్ర పరశురాములు,బత్తిని శ్రీనివాస్, రేణుక, కార్యదర్శి సుమంత్, వార్డు సభ్యులు, గౌడ సంఘము సభ్యులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు

## కొండగట్టు అంజన్న సన్నిధిలో జగిత్యాల డిఎస్పీ పురుషోత్తమ రెడ్డి ప్రత్యేక పూజలు



మల్యాల, మే 03(విజన్ ఆంధ్ర):

జగిత్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారిని ఆదివారం జగిత్యాల డిఎస్పీ పురుషోత్తమ రెడ్డి దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు అర్చకులు, అధికారులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం వేద పండితులు ఆయనకు ఆశీర్వచనాలు అందించి స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.? డిఎస్పీ ఆలయ పరిసరాలను పరిశీలించిన ఆయన, భక్తుల భద్రత మరియు సౌకర్యాల విషయంలో పోలీసు యంత్రాంగం ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, పోలీసు సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు

# ఐఎన్టియుసి 79వ ఆవిర్భావ దినోత్సవం

**ఆర్.జి.--1 సివిల్ డిపార్ట్‌మెంట్‌లో కార్మికుల ఐక్యత ప్రతిబింబం**

**కుందూరు బుచ్చయ్య జెండా ఆవిష్కరణలో ప్రధాన పాత్ర**



రామగుండం ప్రతినిధి: మే 3 (విజన్ ఆంధ్ర)

ఐఎన్టీయూసీ 79వ ఆవిర్భావ దినోత్సవం ఆర్.జి.--1 సివిల్ డిపార్ట్‌మెంట్‌లో ఘనంగా జరిగింది. అసిస్టెంట్ సెక్రటరీ తుమ్మ రవి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలో బ్యాచ్ సెక్రటరీ కుందూరు బుచ్చయ్య జెండా ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా సివిల్ సూపర్‌వైజర్ రామచంద్రారెడ్డి పాల్గొన్నారు. నాయకులు సంగ రాజమొగిలి, రాఘవరెడ్డి, బి. తిరుపతి, డి. శ్రీనివాస్, జి. సత్తయ్య, ఎం.సి. శ్రీనివాస్, పి. స్వప్న రామాచారి హాజరై ఉత్సాహాన్ని పెంచారు. కార్మికుల హక్కుల పరిరక్షణకు ఐఎన్టియుసి కట్టుబడి ఉందని ఈ కార్యక్రమం స్పష్టం చేసింది. అధిక సంఖ్యలో సభ్యులు పాల్గొనడం వల్ల వేడుక విజయవంతమైంది. కార్మిక సంఘం ఐక్యతను ప్రతిబింబించిన ఈ వేడుకలో స్ఫూర్తిదాయక వాతావరణం నెలకొంది. ఐఎన్టీయూసీ నాయకత్వం కార్మికుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందని హాజరైనవారు అభిప్రాయపడ్డారు. ఈ వేడుక ఆర్.జి.--1 సివిల్ డిపార్ట్‌మెంట్ చరిత్రలో ఒక గుర్తుండిపోయే ఘట్టంగా నిలిచింది.

**పోతుగల్ లో ఘనంగా**

# శ్రీ కరికే రాజయ్య స్మారక క్రికెట్ టోర్నమెంట్ -- 2026



విజన్ ఆంధ్ర, ముస్తాబాద్

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలో క్రీడా ప్రియులకు శుభవార్తగా “శ్రీ కరికే రాజయ్య స్మారక క్రికెట్ టోర్నమెంట్ -- 2026” ఆదివారం ఘనంగా ప్రారంభమైంది. పోతుగల్ గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్ గ్రౌండ్‌లో నిర్వాహకుడు కరికే మనుబ్రహ్మ,కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి పెద్ది శ్రీనివాస్, ఉప సర్పంచ్ కోల కృష్ణ చేతుల మీదుగా పోటీలను ప్రారంభించారు.మండలంలోని పలు గ్రామాలకు చెందిన జట్లు ఈ టోర్నమెంట్‌లో పాల్గొంటుండగా, యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించాలనే ఉద్దేశంతో ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.పోటీల విజేతలకు ఆకర్షణీయమైన బహుమతులు ప్రకటించారు.మొదటి బహుమతి ?15,555తో పాటు ట్రోఫీ, రెండో బహుమతి ?11,111తో పాటు ట్రోఫీ ఇవ్వనున్నారు. అదనంగా “మ్యాన్ ఆఫ్ ది సిరీస్”కు ?2,000 నగదు బహుమతి, “మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్”కు ట్రోఫీతో పాటు బైక్ హెల్మెట్ ప్రదానం చేయనున్నారు.ప్రతి జట్టుకు ఎంట్రీ ఫీజు ?1,500గా నిర్ణయించగా, లీగ్ మ్యాచ్‌లు 10 ఓవర్లుగా నిర్వహించబడతాయి. ఇందులో 3 ఓవర్ల పవర్ ప్లే ఉంటుంది.సెమీఫైనల్, ఫైనల్ మ్యాచ్‌లు 12 ఓవర్లుగా, 4 ఓవర్ల పవర్ ప్లేతో నిర్వహించనున్నారు.టోర్నమెంట్ ప్రారంభమైన తొలి మ్యాచ్‌లో సేవాలాల్ తండ మరియు గూడెం గ్రామాల మధ్య జరిగిన పోటీలో గూడెం జట్టు విజయం సాధించింది.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు కరికే మనుబ్రహ్మ, జంగ విజయ్, ఈసరి అంజి, జంగ బాలకిషన్, గుంటుక శ్రీకాంత్, సురేష్,నరేష్ లు పాల్గొన్నారు. అలాగే వార్డు సభ్యుడు అది శేఖర్‌తో పాటు జంగ నరేష్, శ్రీనివాస్, నాని, కిట్టు, శ్రీనివాస్ తదితరులు హాజరయ్యారు.ఆర్గనైజర్లు బంతులను అందిస్తారని, స్క్రూప్ బ్యాట్స్ వినియోగానికి అనుమతి లేదని స్పష్టం చేశారు. అంపైర్ నిర్ణయం తుది నిర్ణయంగా పరిగణించబడుతుందని తెలిపారు.

# పేదల గూడు కల సాకారం దిశగా ప్రజా ప్రభుత్వం



**- ముస్తాబాద్‌లో గృహప్రవేశ కార్యక్రమాలు**

విజన్ ఆంధ్ర, ముస్తాబాద్

పేదలకు స్వంత ఇల్లు కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఏళ్ళ బాల్ రెడ్డి పేర్కొన్నారు. ముస్తాబాద్ మండల కేంద్రంతో పాటు సేవాలాల్ తండా (బట్టొని తాళ్లు), మోహినికుంట, చీకోడ్, గోపాల్‌పల్లి, గూడూరు గ్రామాల్లో నిర్వహించిన నూతన గృహప్రవేశ కార్యక్రమాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి రాణి నర్సయ్య మాట్లాడుతూ, గూడు లేని పేదలు ఉండకూడదన్నదే ప్రభుత్వ ఉద్దేశమని తెలిపారు. రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల పంపిణి కార్యక్రమంలో అర్హులందరికీ ఇళ్లు అందజేయనున్నట్లు వెల్లడించారు. నిరుపేదల స్వంతింటి కలను నిజం చేయడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని నాయకులు పేర్కొన్నారు. గృహప్రవేశ కార్యక్రమం నిర్వహించిన లబ్ధిదారులకు నియోజకవర్గ ఇంచార్జీ కేకే మహేందర్ రెడ్డి తరపున నూతన పట్టు వస్త్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ కేకే మహేందర్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు నాయకులు పాల్గొన్నారు.



# కాల్పుల ఘటనలో గాయపడ్డ బాధితులకు అన్ని రకాలుగా అండగా ఉంటాం

**- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు**

కరీంనగర్, మే 3 (విజన్ ఆంధ్ర)

కరీంనగర్ లోని పీఎంజే జ్యువెలరీ లో చొరబడి కాల్పులు జరిపి దొంగతనానికి పాల్పడిన దుండగులను పోలీసులు పట్టుకొని కఠినంగా శిక్షించాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. పిఎంజె జువెలర్స్ లో దుండగులు జరిపిన కాల్పుల్లో పలువురు గాయపడ్డారని వారికి మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. బాధితులకు ప్రభుత్వం తరపున సహాయ సహకారాలు అందేలా చూస్తామని చెప్పారు. బాధితులకు అన్ని రకాలుగా అండగా ఉంటామని తెలిపారు. డిఐజి చంద్రశేఖర్ రెడ్డి సిపి గౌస్ ఆలం సత్వరమే స్పందించి ఘటనా స్థలాన్ని సందర్శించి వివరాలు సేకరించిన అభినందనీయమని పేర్కొన్నారు. దుండగులను పట్టుకునేందుకు పోలీస్ అధికారులు ముమ్మరం గా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. కాల్పుల ఘటన చోరీపై ప్రజలంతా ఎలాంటి ఆందోళన చెందవద్దని రాజేందర్రావు కోరారు. శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు అహర్నిశలు పాటుపడుతున్నారని పేర్కొన్నారు.

# సనాతన ధర్మం,సంస్కృతి పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**కుమ్మరికుంట సుధాకర్**

విజన్ ఆంధ్ర : చిగురుమామిడి

శ్రీ వెంకరేశ్వర స్వామి హిందూ సమ్మేళన సమితి ఆధ్వర్యంలో చిగురుమామిడి మండలం లోని సుందరగిరి ఉప మండల కేంద్రంలో ఘనంగా హిందూ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రధాన వక్తగా హాజరైన ఆర్ఎస్ఎస్ విభాగ్ సంపర్క ప్రముఖ్ కుమ్మరికుంట సుధాకర్ మాట్లాడుతూ హిందువుల ఐక్యతే దేశానికి శ్రీరామ రక్ష అన్నారు. సనాతన ధర్మ పరిరక్షణకు హిందూ ఐక్యత అత్యంత అవసరమని,కుల, ప్రాంతీయ విభేదాలను పక్కనపెట్టి హిందువులందరూ ఒకే కుటుంబంగా భావించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ స్థాపనకు వంద సంవత్సరాలు పూర్తయ్యాయని, ఈ కాలంలో సంఘం దేశహితం,మాతృభూమి సేవ,హిందూ సంస్కృతి పరిరక్షణ కోసం నిరంతరం పనిచేసిందన్నారు. వందేళ్ల ఉత్సవాల భాగంగా 'పంచ పరివర్తన్' దిశగా సమాజంలో మార్పు తీసుకురావడానికి ప్రయత్నాలు కొనసాగుతున్నాయని తెలిపారు. సామాజిక సమరసత, సంస్కృతి-సాంప్రదాయాల పరిరక్షణ, పర్యావరణ సంరక్షణ, కుటుంబ ప్రబోధన్, పౌర నియమావళి వంటి అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లే దిశగా సంఘం కృషి చేస్తోందన్నారు. అదే విధంగా శ్రీ సనకసనంద మహారాజ్ స్వామి, తిప్పర్తి రమాదేవి తదితరులు మాట్లాడుతూ సనాతన ధర్మం,సంస్కృతి పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. దేశభక్తి, జాతీయ భావం పెంపొందించుకోవాలని, విదేశీ ప్రభావాలను ఎదుర్కొనేందుకు సమాజంలో హిందూ ఐక్యత అవసరమని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ సమితి అధ్యక్షులు శ్రీరామోజు రాజ్ కుమార్ సమితి బాధ్యులు,సుందరగిరి గ్రామ సర్పంచ్ జంగా శిరీష రమణ రెడ్డి వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు,హనుమాన్ భక్తులు పాల్గొన్నారు








## జ్యూలరీ షాపులో కాల్పులు

మొదటిపేజీ తరువాయి

వచ్చారు. దుండుగులు తెలుగు, హిందీ భాషలు మాట్లాడుకున్నారు. ఐదుగురు కలిసి తుపాకులు చూపించి బెదిరించి అభరాణలను చోరీ చేసేందుకు యత్నించారు. అడ్డుకున్న షాపు సేల్స్ మేనేజర్, ఇతర సిబ్బందిపై కాల్పులు జరిపారు. సిబ్బంది చాలా ధైర్యంగా తెగించి అడ్డుకున్నారు. ఆ క్రమంలోనే వారికి గాయలయ్యాయి. ఇప్పటి వరకైతే ప్రాణాపాయం ఏమీ లేదని డాక్టర్లు చెబుతున్నారు. అయినప్పటికీ బాధితులకు మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ కు తరలిస్తున్నాం.ఈ ఘటన జరిగే సమాయానికంటే 10 నిమిషాలకు ముందే షాపు సమీపంలోనే అభివృద్ధి పనులను ప్రారంభించే కార్యక్రమంలో పాల్గొన్నా. ఘటన జరిగిన వెంటనే నగర పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో పోలీసులు అప్రమత్తమై కరీంనగర్ ను చుట్టుముట్టారు. దుండుగులను పట్టుకుంటారనే నమ్మకం ఉంది. ఏదేమైనా అధికారులు సీసీ పుటేజీ పరిశీలిస్తున్నారు. కమాండ్ కంట్రోల్ రూంలోని సీసీ పుటేజీ పరిశీలిస్తున్నారు. క్లూస్ టీం వచ్చింది. బాధితుల స్టేట్ మెంట్ తీసుకుంటున్నారు. దొంగ తనం చేయడానికే షాపులోకి చొరబడ్డట్లు తెలుస్తోంది. సిబ్బంది అడ్డుకోవడంతో ఒక బ్యాగును ఇక్కడే జార విడిచారు. ఎంత గోల్డ్, ఇతర అభరణాలు ఎత్తుకెళ్లారనేది పోలీసుల విచారణలో తేలుతుంది

